నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 04. 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాలానగర్ : రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసకున్నది. ఎస్ఐ తిరుపాల్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం నాగర్ కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తుఫాన్ ఎదురుగా రోడ్డు దాటు తున్న వ్యక్తిని ఢీన్నది. దీంతో అదుపుతప్పి రోడ్డు పక్కకు ఉన్న చెట్లను ఢీకొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా,తుఫాన్ లో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయా లయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో మహబూబ్‌నగర్ ప్రభు త్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు బాలానగర్ ఎస్ఐ తిరుపాల్ జి శవాన్ని జడ్చర్ల ప్రభుత్వాస్పతికి పోస్టుమార్టం నిమిత్తం పంపికేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి

నవతెలంగాణ నవాబ్ పేట



మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించాలని అమర వీరుడు కాసోజు శ్రీకాంతాచారి వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ప్రాణాలు త్యాగం చేశారని విశ్వకర్మ సంఘం నాయకులు అన్నారు. నవాబ్ పేట మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం నాయకులు ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటయ్య చారి చారి, ప్రధాన కార్యదర్శి పాండు రంగయ్య చారి,ఉపాధ్యక్షులు భోజయ్య చారి, బ్రహ్మంచారి,సుధాకర్ చారి,శేఖర్ చారి, సత్యం చారి,వాసు చారి,గణేష్ చారి ,మహేష్ చారి,వీరన్న చారి,సత్యనారాయణ చారి ,రాఘవేంద్ర చారి,మురళి చారి,రామకృష్ణ చారి,నరేష్ చారి,నర్సింలు చారి,రవి చారి,విష్ణు చారి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే 2కె రన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు యువకులు విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం కోసమే టూకే రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ రెవెన్యూ అదన కలెక్టర్ మోహన్ రావు తెలిపారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మున్సిపల్,క్రీడలు,యువజన శాఖల ఆద్వర్యంలో పట్టణ కేంద్రం లోని స్టేడియంలో 2కే రన్ ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులు ప్రారంభించి పాల్గొన్నారు . స్టేడియం నుండి ప్రారంభమైన 2కే రన్ తెలంగాణా కౌరస్తా నుండి స్టేడియం వరకు కొన సాగింది. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో వివిధ శాఖలకు చెందిన అధి కారు లు, విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకా రులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించామన్నారు.ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్,డి.ఆర్‌డిఓ నర్సింహులు, డీపీఆర్‌ఓ శ్రీనివాస్,జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఎల్‌డిఎం.భాస్కర్ ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కెకృష్ణ, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధరణలో ఒక సంవత్సరం పూర్తి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- నవాబ్ పేట



ప్రజాధరణలో ఒక సంవత్సరం పూర్తి అయ్యిందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.నవాబు పేట మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలుపు బాటలో నిలిపిన మండల ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపారు. మీ అందరి అన్నగా ,తమ్ముడి గా,కొడుకుగా, స్నేహితునిగా మీ అందరితో మెలుగుతూ పరిపాలన చేసుకుంటున్నా మీరే నా మార్గదర్శ కులన్నారు.

బంగ్లాదేశ్ హిందువుల పై దాడులకు నిరసనగా ర్యాలీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

బంగ్లాదేశ్ లో హిందు స్వాముల అక్రమ అరెస్టులు హిందువులపై దాడులకు నిరసనగా హిందు ఐక్య వేదిక, హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి న్యూ టౌన్, బస్‌స్టాండ్, బాల గంగాధర్ తిలక్ చౌరస్తా నుండి క్లాక్ టవర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోహిందు ఐక్య వేదిక కన్వీనర్ సీమ నరేందర్ స్వామి,కంచికమకోటి పీఠం స్వాములు,ధార్మిక సంస్థల ప్రతినిధులు,వీహెచ్పి జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, జిల్లా సంఘచాలక్ వసంతం వెంకటేష్, ఇస్కాన్ జిల్లా ప్రతినిధులు కొండన, రాజా మల్లేష్, మెట్టుకడి శ్రీనివాస్, కూర్మన్న, పడకుల బాలరాజు, నాత్మల్, సురేష్ దూధ్, అంజయ్య, సతీష్ కుమార్, నలిగేశి లక్ష్మీనారాయణ, రెబ్బ విగ్నేష్ కాంత్, రఘు శర్మ శ్రీకాంత్ శర్మ , శివ నాగలక్ష్మి, గాయత్రి, మఠం మయుర్నాథ్, శివకుమార్, మనోజ్, కుమార్, సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ- జడ్చర్ల

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జరుపుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మున్సిపల్ కార్మికులు, అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు.

108 -102 అంబులెన్స్‌లో డ్రైవర్ ఉద్యోగాలు

నవతెలంగాణ-జడ్చర్ల

108 మరియు102 అంబులెన్స్‌లో డ్రైవర్ ఉద్యోగాలు,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాలు తేది: 05-12-2024 గురువారం 108,102 అంబులెన్సులు లో డ్రైవర్,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం భర్తీ కోసం, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ టెక్నీషియన్ సంస్థవారు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఆధార్ కార్డుతో హాజరు కావాలని కోరారు.

నందిత పుట్టినరోజు వేడుకల్లో అభిమన్యు రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల్ కుత్నేపల్లి గ్రామ పంచాయ తీలోని చాకలి సుధాకర్ కూతురు నందిత మొదటి పుట్టినరోజు వేడుకలకు బీఆర్ఎస్ యువనేత శ్రీ చిం చోడ్ అభిమన్యు రెడ్డి హజరైయ్యాడు. మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ యువనాయకులు ,యూత్ వింగ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు రోజు ఉచిత ప్రవేశం కల్పించాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



పిల్లల మర్రిలోగల హజ్రత్ సయ్యద్ జమాల్ హుస్సేని చిస్తీ, సయ్యద్ కమాల్ హుస్సేనీ చిస్తీ రహ మతుల్లా అలై దర్గా 649వ (పీర్లమర్రి) ఉర్సు ఉత్సవాలు ఈనెల 7 నుంచి 9 వరకు ప్రారంభం కానున్నాయని,ఈనెల 8వ తేదీ ఉర్సు రోజు పర్యాటకులకు ఉచిత ప్రవేశం కల్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు జామీయ మజీద్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ జకీ, దర్గా కమిటీ అధ్యక్షులు షా మహ్మద్ ఫజల్ ఖాన్ వినతి పత్రం అందజేశారు.పర్యాటకులు, భక్తులు దర్గాకు వచ్చి దర్శనం చేసుకుంటారని ఉర్సురోజు ఉచిత ప్రవేశం కల్పించాలని వారు కోరారు.

సైబర్ నేరస్తుల బారిన పడకండి : ఎస్సై

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల ప్రజలు పర్సనల్ లోన్స్ క్రెడిట్ కార్డుల పేరుతో ఆన్‌లైన్‌లో సైబర్ నేరస్తులు లింకులు పంపి ఫోన్ కాల్ చేసి మాయమాటలు చెప్పి తమ అకౌంట్లో ఉన్న డబ్బులు మాయం చేస్తారని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండా లని ఎస్సై విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్తుల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అనుమానం వస్తే అధికారిక సైట్లు బ్యాంకులు మాత్రమే సంప్రదించాలని సూచించారు.

రేపు మార్కెట్ యార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ- నవాబ్ పేట

రేపు బాలాజీ మార్కెట్ యార్డు పాలకవర్గం చైర్మన్ గా హరలింగం ముదిరాజ్, వైస్ చైర్మన్ గా తులసి రాం నాయక్ లతో పాటు మొత్తం 14 డైరెక్టర్ లు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ కుమార్ లు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు నేతలు అధికారులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పాలమూరును వణికిస్తున్న

ఫెంగల్ తుపాన్

- ఈదురుగాలు, జల్లులకు పంటనష్టం
- వరికోతల సమయంలో రైతులకు భయం
- రెండు రోజులుగా మేఘావృతం
- ఆందోళనలో అన్నదాతలు

ఫెంగల్ తుపాన్ పాలమూరును వణికిస్తోంది.ఈదురుగాలులు, ముసురు వర్షాలతో వరి పంటకు భారీ నష్టం వాటిల్లే అవకాశాలున్నాయి.పంటకోత దశలో వస్తున్న తుపాన్ వల్ల పంటలు దెబ్బతినే అవకాశాలున్నాయి. వరికోతలకు కూలీల కొరత వల్ల రైతులు హార్వేస్టర్ మీదనే ఆధార పడి ఉన్నారు. ఒక ఊరిలో వందలలో వరిసాగు చేశారు. దీంతో మిషన్‌లు తగినన్ని లేకపోవడంతో పంట కోత ఆలస్యమౌతున్నది.తుఫాన్ వల్ల వరి కోతలు ముందుకు సాగవు. దీంతో మిర్చి, మొక్క వంటి పంటలకు సైతం తూపాన్ ప్రభావం ఉంటుందని రైతులు తెలిపారు.





వర్షం వస్తే.. పంట చేతికి రాదు

ఇప్పటికే అధిక వర్షాలకు వరి పంట నేల కొరిగింది. ఇప్పుడు వర్షాలు వస్తే... పంట నేలమట్టం అవుతోంది.నీళ్లలో మొలక వచ్చి పంట చేతికి రాకుండా పోతుంది.

నాసరయ్య, రైతు బిజనపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకొన్నది.మరో 20 రోజులు అయితే పంట ఇంటికి చేరుకుంటుంది. అయితే ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తి, మొక్క జొన్న పంటలు ఒకేసారి కోత దశకు చేరుకున్నాయి. ముఖ్యంగా వరి కోతకు కూలీలు సుముఖంగా లేరు. పత్తి తీయడానికి వెళ్తున్నారు. పత్తి తీయడానికి సైతం కర్నూలు, కర్నాటక ప్రాంతాల నుంచి కూలీలు వస్తున్నారు. వరి కోతలకు హార్వేస్టర్‌ను ఉపయోగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 6 లక్షల ఎకరాలలో వరిసాగు చేశారు. ఒకసారి వరి పంటలు కోతకు రావడంతో యంత్రాలు కూడా సరిపోవడం లేదు. దీంతో మరో 20 రోజుల పాటు కోతలు ఉండే అవకాశాలున్నాయి. మరికొన్ని గ్రామాలల్లో వందల ఎకరాల వరి పంటను సాగు చేశారు. జూరాల కింద 80 వేల ఎకరాలు, కోయిల్‌సాగర్ పరిధిలో 25 వేల ఎకరాలు, కెఎల్ఐ కింద 2.50 లక్షల ఎకరాలు, బీమా, నెట్టెంపాడుతో పాటు సప్తసముద్రాలు, ఇతర చెరువు కింద మొత్తం 6 లక్షల ఎకరాలు సాగు చేశారు. ఒకేసారి వరికొతకు రావడంతో హార్వేస్టర్ అవసరం అధికమైయ్యింది. నల్లగొండ జిల్లా నుంచి యాంత్రాలు పాలమూరుకు వచ్చాయి.అయినా సరిపోవడం లేదని రైతులు తెలిపారు.వరి కోతలు ఆలస్యం అయినా కొద్ది తుపాన్ ప్రభావం తీవ్రంగా పడే అవకాశాలు ఉన్నాయి. గత మూడు రోజులుగా వరి రైతులను తుపాన్ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటి అల్పపీడనంగా ఏర్పడితే పాలమూరులో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.కవర్లు, పడాలు తెచ్చి వరి కుప్పలను కాపాడుకునే ప్రయత్నంలో రైతులు ఉన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు తగిన సలహాలు సూచనాలు ఇచ్చి పంటలు కాపాడుకునే ప్రయత్నాలు చేయాలని పలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

విపత్తు నివారణ చర్యలు తీసుకోవాలి

జిల్లాలో కురుస్తున్న వర్షాల నుంచి పంటలను కాపాడుకునే విధంగా రైతులను అధికారులు చైతన్యం చేయాలి. ముఖ్యంగా వరి పంటలు కోతలకు వచ్చే సమయంలో హార్వేస్టర్ కొరత అధికంగా ఉన్నది. దీంతో కర్నాటకతో పాటు ఇతర జిల్లాల నుంచి యంత్రాలను తెచ్చి కొతలకు ఉపయోగ పడేవిదంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల వారు రైతులు కోరుతున్నారు.

బాల్‌రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

‘దివ్యాంగుల కోసమే సంక్షేమ పథకాలు ’



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దివ్యాంగుల సంక్షేమ కోసం ప్రభుత్వం సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం అంబేద్కర్ అడిటోరియం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు,గౌరవంగా జీవించేందుకు కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో దివ్యాంగుల సమస్య లు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దివ్యాంగూలకు అంగవైకల్య నిర్ధారణ కు సదరం క్యాంపులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళ,బుధ,గురువారాల్లో నవంబర్ మాసం లో నిర్వహించి 600 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన వారికి మీ సేవ ద్వారా స్లాట్ ల ప్రకారం డిసెంబర్ మాసం లో సదరం క్యాంపులు నిర్వహణ షెడ్యూల్ బుధవారం ప్రకటించ నున్నట్లు తెలిపారు. 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు లో దివ్యాంగుల కు 5 శాతం కోటా కల్పించినట్లు,అర్హత కలిగిన వారికి 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు స్థలం ఉన్న వారికి అర్హులైన దివ్యాంగులకు 5 లక్షల రూ.లు సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.పెన్షన్ లు ప్రభుత్వం ఆదేశాలు ననుసరించి మంజూరు చేయనున్నట్లు తెలిపారు.పలువురు స్వచ్చంద సంస్థలు దివ్యాంగులు కోరినట్లు సీనియర్ సిటిజన్ లు,దివ్యాంగులకు హెూం, దివ్యాంగులకు క్రీడా స్థలం కు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,డి.ఆర్.డి. ఓ లను ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం గురించి అవగా హన కలిగి ఉండాలని అన్నారు.పారాలీగల్ వాలంటీర్ గా కమిటీ లలో దివ్యాం గులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, డీపీఆర్వో శ్రీనివాస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజు చంద్రశేఖర్,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, దివ్యాంగుల అసోసియేషన్ లు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళి



జడ్చర్ల : మున్సిపల్ చైర్ పర్సన్ కొనేటిపుష్పలత తెలం గాణ కోసం ఆత్మార్పణ చేసు కున్న కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతిని సందర్భంగా శ్రీకాంత్ చారి త్యాగాన్ని స్మరించుకుంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గోన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు

- 4 నుంచి 8 వరకూ అన్ని మండలాల్లో కార్యక్రమాలు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



నవతెలంగాణ- బాలానగర్/ జడ్చర్ల

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.82 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మంగళవారం వెల్లడించారు. ఈనెల 4 నుంచి 8 వ తేదీ వరకూ అన్ని మండలాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయను న్నామని వివరించారు. ప్రజాపాలనలో భాగంగా రాబో యే ఐదు రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలను విడుదల చేసిన ప్రకటనలో అనిరుద్ రెడ్డి వివరించారు. 4 బాలా నగర్, రాజాపూర్, 5వ తేదీన నవాబుపేట, జడ్చర్ల టౌన్, 6 జడ్చర్ల మండలం, జడ్చర్ల టౌన్, 7 మిడ్జిల్, 8 ఊర్కొండ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.4 బాలా నగర్ మండలంలోని గంగధారిపల్లి లో పంచాయితీ భవనానికి శంకుస్థాపన, బాలానగర్ ప్రభుత్వా సుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు. గౌతాపూర్, నందారం, నేరెళ్లపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి, పెద్దబావి తాండా, పలుగు తాండా, తిరుమలగిరి గ్రామాల బీటీరోడ్ల నిర్మాణానికి, పెద్ద రేవల్లి లో సీసీ రోడ్ నిర్మాణానికి, చిన్న రేవల్లిలో అంగన్ వాడి భవన నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామన్నారు. అలాగే అదేరోజున రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడలో విద్యుత్ సబ్ స్టేషన్, సిమెంటు రోడ్ల నిర్మాణానికీ, నాన్ చెరువు తాండాలో పంచాయితీ భవన నిర్మాణానికీ, చెన్న వెల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు.దీంతో పాటుగా సోమ్లా నాయక్ తాండా, రాజాపూర్, దోండ్లపల్లిలో బీటీ రోడ్ల నిర్మాణానికి కూడా శంస్థాపనలు చేస్తామని తెలిపారు. 5 వ తేదీన నవాబుపేట మండలంలోని కేశవ రావుపల్లిలో పంచాయితీ భవనానికీ, కూచూరు లో అంగన్ వాడి భవన నిర్మాణానికీ, నవాబు పేటలో సీసీ రోడ్ నిర్మాణానికి, చౌడూరు గవర్న మెంట్ హైస్కూల్ లో టాయిలెట్ల నిర్మాణానికీ, తీగలపల్లి గేటు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికీ శంఖస్థాపనలు చేస్తామని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అదేరోజున సాయంత్రం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో జరిగే కార్యక్రమంలో మెప్మా మహిళా గ్రూపుల సభ్యులకు రూ.1.50 కోట్ల రుణాలను పంపిణీ చేస్తామన్నారు. 6 వతేదీన జడ్చర్ల మండలంలోని ఎక్వా యిపల్లి, పెద్ద ఆదిరాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి, చిన్న ఆదిరాల, గుట్టకాడిపల్లి, మర్రిచెట్టు తాండా, బోయలకుంట క్రాస్ రోడ్ లో బీటీ రోడ్ల నిర్మాణానికీ, ఆలూరులో అంగన్ వాడి, శిఖరగానిపల్లిలో పంచాయితీ భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని తెలిపారు. అలాగే జడ్చర్ల పట్టణంలోని 27వ వార్డు ఇందిరానగర్, 6 వ వార్డు పాత బజార్ లో స్టామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు. 7వ తేదీన మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి, బైరంపల్లి, దోనూరు, వాడ్యాల, కేజీబీవీ స్కూల్, మసిగుండ్లపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి, చిల్వేరులో అంగన్ వాడి భవన నిర్మాణానికి, బోయిన్ పల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి, మిడ్జిల్-కొత్తపల్లి డబుల్ రోడ్ బీటీరోడ్ నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తా మని మ్మెల్యే చెప్పారు. 8వ తేదీన ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి, జకినాలపల్లి, ఇప్పపహాడ్ లలో సీసీ రోడ్ల నిర్మాణానికీ, రాచాలపల్లిలో బీటీ రోడ్ నిర్మాణానికీ, జకినాల పల్లిలో కొత్త చెరువు నిర్మాణానికీ, గుండ్లగుంటపల్లిలో అంగన్ వాడి భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని అనిరుధ్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సీఎం కప్ క్రీడల మైదానాన్ని తహశీల్దార్ ,ఎంపీడీవో పరిశీలన

నవతెలంగాణ- నవాబ్‌పేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల పోటీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించడంతో మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉన్న మైదానాన్ని తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ఎంఈఓ నాగ్యానాయక్ ఆధ్వర్యంలో మైదానాన్ని పరిశీలించారు. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అంచెలంచెలుగా ఆటల పోటీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాలమేరకు ఈ పోటీలు నిర్వహించడం జరిగుతుందని వారు తెలిపారు.ఆసక్తి ఉన్న క్రీడాకారులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ గోపాల్ విష్ణు ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ లు పీఈటీ లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడే జడ్చర్లలో బీజేపీ బహిరంగ సభ

నవతెలంగాణ మిడ్జిల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం జడ్చర్ల పట్టణంలో నిరసన సభ నిర్వహి స్తున్నట్లు బీజేపీ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను నెర వేర్చడంలో వైపల్యమైందన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందిఈ కార్యక్ర మానికి జాతీయ బీసీ కమి షన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరవుతున్నారని చెప్పారు.

అవినీతి నిరోధక వారోత్సవాల పోస్టరావిష్కరణ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

డిసెంబరు 3 నుండి 9వ తేదీ వరకు జరిగే అవినీతి నిరోధక వారోత్స వాలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో అవినీతి రహిత సమాజం ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కలలు గన్న బంగారు తెలంగాణకు అవినీతి రహిత సమాజం దారి చూపుతుందని ఉద్ఘాటించారు.ప్రజల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చట్టవిరుద్ధమైన మార్గాల్లో పనిని పొందడానికి మధ్యవర్తులు అవినీతికి పాల్పడే అవకాశాన్ని అరికట్టాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దోషులకు శిక్షపడిన అవినీతి కేసుల్లోని ఫిర్యాదుదారులు, సాక్షులను సన్మానించడం వంటివి ఉంటాయన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం పరి పాలన అధికారి శంకర్,సయ్యద్ అబ్దుల్‌ఖాదర్ జిలానీ,లింగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం


నవతెలంగాణ- జడ్చర్ల



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జడ్చర్ల భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థినీ, విద్యార్థులకు జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు పళ్ళు, బహుమతులు ప్రధానం చేశారు. దివ్యాంగులకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లతను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురాం గౌడ్,ఉమాశంకర్‌గౌడ్, జ్యోతి,లత,భవిత కేంద్రం నిర్వాహకురాలు విజయలక్ష్మి ,సునీత నాయకులు కోనేటి నర్సిములు, పరమటయ్య గోనెల రాధాకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించేందుకు ‘కళాజాత’

నవతెలంగాణ- నవాబ్ పేట



ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాత ఏర్పాటు చేశామని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీ డీవో జయరాం నాయక్, ఎంపీఓ బద్రు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో ,కారుకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో,మరికల్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవాల ప్రజలకు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. .రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ పథకాల వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం విజయకాంత్ ఆధ్వర్యంలో పాటలతో, డప్పుల నృత్యం చేస్తూ కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ కళాజాత బృందం జయప్రకాష్ అశోక్ చారి ,ఉదయ్ కుమార్, ఫ్రాంక్లిన్ సంతోషమ్మ పద్మ పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా ఎప్పటికప్పుడు తరలించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెబ్బేరు

వర్షాలకు ధాన్యం తడవకుండా ఎప్పటికప్పుడు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన పెబ్బేరులో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం వర్షానికి తడచిపోకుండా ఎప్పటికప్పుడు తరలించాలని, మిగిలిన వాటిపై టార్పాలిన్ కప్పాలని సూచించారు. అనంతరం సాయిగోపాల్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వల రికార్డులను పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషను మంగళవారం డీపీఓ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉన్నాయా లేదా అనేది పరిశీలించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 132 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిల్లో అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఆశాలకు సర్వే డబ్బులు చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



నవతెలంగాణ -మదనాపురం

గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో సర్వే డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ డబ్బులు చెల్లించాలంటూ మంగళవారం ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో కొత్తకోట మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ 2023లో ఆశా కార్యకర్తలు చేసిన లెప్రసీ సర్వే డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని, 2024 లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చెల్లించడం లేదని ఆరోపించారు. ఇంటర్, గ్రూప్3 పరీక్షల డ్యూటీలు చేసిన ఆశాలకు ఎలాంటి గౌరవేతనం ఇవ్వకుండా ఒట్టి చేతులతో పంపించారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఆశాలకు రూ.18వేల ఫిక్స్ వేతనం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా నేటికీ ఆశలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో సర్వే డబ్బులు ఇవ్వకుండా మళ్లీ లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య అధికాకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశల సంఘం అధ్యక్షురాలు మంజుల, పుష్ప, అర్చన ,సంతోష, రజిత, రేణుక ,చంద్రకళ, పాలెం, మంజుల , చిట్టెమ్మ, భాగ్య, స్వాతి, పద్మ శ్వేత, గీత, కాంచన తదితరులు పాల్గొన్నారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో డీఈఓకు సన్మానం



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారిగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అబ్దుల్ ఘనిని వనపర్తి జిల్లా అవాజ్ కమిటీ తరుపున మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓను శాలువాతో సత్కారించి స్వీట్ పంచారు. వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పెద్ద ఖాజా, జిల్లా జర్నలిస్ట్ నాయకులు ఎండీ.నిరంజన్, మహమ్మద్ రఫీ పాల్గొని సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ద ఖాజా మాట్లాడుతూ ఈరోజుల్లో ముస్లిం మైనార్టీల సమస్యలు పేరుకపోతున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే 33 శాతం వెనుకబడి ఉన్నారని బాబు రాజేంద్ర ప్రసాద్ కమిటీ 2007లో నే అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారని తెలిపారు. కాని నేటి వరకు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు కాలేదన్నారు. కాబట్టి ముస్లిం నిరుద్యోగులకు ప్రతి శాఖలో యుద్ధ ప్రతిపదికగా ఉద్యోగాలు ఇవ్వాలని, మైనార్టీ ఉద్యోగస్తులకు సమాన గౌరవలు ఇవ్వాలని, పనిలో ఆటంకలు కలిగించరాదన్నారు. జిల్లాలో ఉన్న ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి పోస్టులు ఇవ్వాలని కోరారు.

విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

• బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్



భోజనాన్ని పరిశీలిస్తున్న పొలిటికల్ జేఏసీ నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తునదని బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన మదనాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రత్యేకాధికారిణి రేణుక సమక్షంలో వంటగది, విద్యార్థినుల వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్య మెస్, కాస్మోటిక్ చార్జీలు 40శాతం పెంచిందన్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, వసతి కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడ్, అంజన్న యాదవ్, రాఘవేందర్ గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోసం షెడ్డు నిర్మాణం



నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామ సమీపంలోని బాట ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఖానాపురం గ్రామానికి చెందిన కే.మణెమ్మ గోవిందు జ్ఞాపకార్థ కుటుంబ సభ్యులు భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మిస్తున్నారు. మంగళవారం షెడ్డు నిర్మాణ పనులులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగంపేట గ్రామస్తులు నర్సింలుగౌడ్ బాలయ్య, వడ్డే వెంకటేష్, వడ్డే ఆంజనేయులు, రంజిత్ కుమార్‌గౌడ్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రూ.4 వేల పెన్షన్ అందు తుందని, త్వరలోనే పెన్షన్ సాయాన్ని 6 వేలకు పెం చేందుకు కసరత్తు చేస్తోందని చెప్పారు. వనపర్తి జిల్లాలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ కాలేజీ సమీపం లో 1000 చదరపు గజాలలో షెల్టర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ ద్వారా అనుమతులు జారీ చేయించడం జరిగిందని త్వరలోనే వనపర్తి జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, జిల్లాలో మెగా జాబ్ మేళా, రుణ మేళా నిర్వహించడం జరుగుతుందని వాటిని కూడా దివ్యాంగుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా దివ్యాంగులు వ్యాపారం పెట్టుకోవాలనుకుని, బ్యాంకులోన్ కోసం ప్రయత్నించేవారు తమ దరఖాస్తులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెచ్చిస్తే సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలా సాయం చేసేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. రెండు కాళ్ల లేక పోయినా దేశ రాజకీయా ల్లో కీలకపాత్ర వహించిన జైపాల్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఇల్లు లేని దివ్యాంగు లకు ఇందిరమ్మ ఇల్లు లబ్ది చేకూర్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



వికలాంగులంగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరు దివ్యంగులను గౌరవించాలని ఆయన సూచించారు. 2023-24 సంవత్సరానికి గాను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 మంది దివ్యాంగులకు 80 శాతం సబ్సిడీ తో లోన్‌లు ఇవ్వడం జరిగిందని. రాబోయే సంవత్సరం మరింత మందికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే దివ్యాంగులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని, బుధవారం నుంచి కలెక్టరేట్‌లో మూడు రోజుల పాటు అలింకో అనే సంస్థ ద్వారా ఉచితంగా దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల నిర్వహించిన వికలాంగుల ఆటల పోటీలు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, డీఆర్డీఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంక్షేమ శాఖ సిబ్బంది అరుంధతి, రాంబాబు, భాస్కర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌తో ఆరోగ్యవంతమైన యువత

వనపర్తి రూరల్ : గర్భిణులు, పిల్లలకు సమయానుసారంగా వ్యాక్సిన్ ఇస్తే ఆరోగ్య



వంతమైన యువతను తయారు చేయవచ్చని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్వో ద్వారా గద్వాల, వనపర్తి జిల్లాల వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సుపర్వైజర్లకు టీకాల పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీకాలు గర్భిణులు, పిల్లలకు ఒక నిర్దిష్ట సమయంలో టీకాలు ఇస్తేనే అవి సమర్ధవంతంగా పని చేస్తాయని, లేనిపక్షంలో వృధా అవుతుందని ఆయన అన్నారు. మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సుపర్వైజర్లు టీకాల పై పూర్తిస్థాయి శిక్షణ పొంది మండల స్థాయిలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. త్వరలోనే జిల్లాలో మిజిల్, రోటా, ఎలివేషన్, టీకా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. 9 నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ టీకా ఇవ్వడం జరుగుతుందని దీనికొరకు ముందుగా ప్రతి ఇళ్లు తిరిగి టీకా అర్హత ఉన్న వారి జాబితా రూపొందించాలన్నారు. పిల్లలకు టీకా ఇప్పించడం అనేది చాలా మహత్తర కార్యక్రమమని, వైద్య సిబ్బంది బాగా పని చేసి వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉంచినందుకు అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరిగి చిన్నారులకు టీకాలు ఇవ్వడం వల్లే నేడు భారత దేశం పోలియో రహిత దేశంగా మారిందన్నారు. ఎంఆర్ ఎలిమినేషన్ టీకాను సైతం జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎ .శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ బి.శ్రీనివాస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిబ్బంది డా. మురారి, డా.అజర్, డా. డేవిడ్, డా. జోష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, పరిమళ, వంశీ, మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సుపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా



పెబ్బేరు వనపర్తి రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న మున్సిపల్ పాలక వర్గ సభ్యులు

• మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ
• రోడ్డు విస్తరణ పనులపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ పుర పాలకవర్గం సభ్యుల రాస్తారోకో

నవతెలంగాణ-పెబ్బేరు

రోడ్డు విస్తరణ పనులు నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఏడాది పూర్తి కావొస్తున్నా పెబ్బేరు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ పాలక వర్గం గుంతల మాయమైన పెబ్బేరు వనపర్తి రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు పూర్తికాక పోవడంతో పేబ్బేరు వనపర్తి రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. 10 శాతం ఇండ్లను తొల గించి కరెంట్ స్తంభాలు మార్చాల్సి ఉందని, డ్రైనేజీ నిర్మాణాలకు టెండర్లు పూరైనా అగ్రిమెంట్ చేయకపోవడం వల్ల పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. ఈ రోడ్డుపై ఇబ్బందులు పడుతూ నిత్యం వందలాది వాహనదారులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రిస్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతీ మహేందర్, సుమతి ఎల్లయ్య, రా మకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమా ర్‌రెడ్డి, వనం రాములు, వడ్డే రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

• మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్



మదనాపురంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -మదనాపురం

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మంగళవారం మదనాపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల రాఘవేంద్ర, టౌన్ అధ్యక్షుడు రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనివర్ధన్ రెడ్డి, మండల యూత్ మాజీ ప్రెసిడెంట్ మహేష్, మార్కెట్ డైరెక్టర్ జానయ్య శ్రీను, హనుమాన్ రావు, అజ్జకోలు రాజిరెడ్డి, వడ్డె రాములు, మాజీ ఎంపిటిసి కురుమయ్య, కారెడ్డి రవీందర్‌రెడ్డి, నెలివిడి మాజీ సర్పంచ్ కొండన్న, శంకరంపేట గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి ఏడాది పరిపాలన పూర్తి చేసుకున్న సం దర్భంగా పెబ్బేరు మార్కెట్ యార్డులో కాంగ్రెస్ శ్రేణు లు సంబరాలు జరుపకొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చిందని అన్నారు. ముఖ్యంగా రైతాంగానికి రుణమాఫీతో పాటు, వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చి ఆదుకుందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గ్రూప్-4 అభ్యర్థులకు నేడు నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ -వనపర్తి రూరల్

గ్రూప్-4 పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజే స్తా రని కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన 179 మంది అభ్యర్థులను 25 శాఖలకు కేటాయించడం జరిగిందని వీరంతా నియామక పత్రాలు అందుకున్న అనంతరం ఆయా శాఖలలో చేరుతారని ఆయన తెలిపారు. బుధవారం ఉదయం 5:30 నిమిషాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నాలుగు ప్రత్యేక బస్సుల్లో పెద్దపల్లి జిల్లాకు బయలు దేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిషేధిత వలల వినియోగం చట్టరీత్యా నేరం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

కృష్ణానదిలో మత్స్యకారులు నిషేధిత అలివి , పట్టు, లాగుడు వలలను వినియోగించడం చట్ట రీత్యా నేరమని జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్య శాఖ జారీ చేసిన లైసెన్సు ఉన్న వారే నిబంధన ప్రకారం నదిలో చేపలవేట కొనసాగించాలని, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దుచేసి తగిన చర్యలు తీకుంటామని హెచ్చరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో నిందితుడికి జైలు శిక్ష

నవతెలంగాణ -మదనాపురం

డ్రంకెన్ డ్రైవ్‌లో నింధితుడికి ఆరు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మదనాపురం మండల కేంద్రంలో ఐదు రోజుల కిందట గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన దినేష్ మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. టెస్ట్ చేయగా 248 రీడింగ్ దాటిందన్నారు. కేసు నమోదు చేసి మంగళవారం జిల్లా కోర్టులో నిందితుడిని ప్రవేశ పెట్టగా జడ్జీ జానకి ఆరు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహ

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ నరసింహ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను కించపరచకుండా సకలాంగులతో సమానంగా చూడాలన్నారు. వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భానుప్రకాష్ కుమార్ హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయుల రవికుమార్, ఉపాధ్యాయ బృందం, ఐఈపి ఆర్‌డి రాముడు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుగుణ బాయ్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

99 శాతం డేటా ఎంట్రీ పూర్తి

• ఎంపీడీవో శ్రీరామ్‌రెడ్డి



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-ఆత్మకూర్

సమగ్ర కుటుంబ సర్వే డెటా ఎంట్రీ ప్రక్రియ దాదాపు పూర్తి కావొస్తుందని ఎంపీడీవో శ్రీరామ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహింస్తున్న డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామాల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ 99 శాతం పూర్తయిందన్నారు. తప్పులు లేకుండా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు.

లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాల అందజేత



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మహా లక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై ఇస్తోందన్నారు. ఈ కార్యక మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహులు, నాయకులు బాలయ్య, రఫిక్, వడ్డే శీను, రంగన్న, మోహన్, ఆనంద్, జైపాల్, ఎండి.రఫీక్, వడ్డే వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన వారోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ప్రజా పాలన వారోత్సవాలల స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. రుణ మాఫీ విషయంలో దేశంలో ఎక్కడ లేని విధంగా దాదాపు రూ.21వేల కోట్లు ఖర్చు చేసి రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.

మహిళా సంఘాలకు కోటి 30 లక్షల చెక్కు పంపిణీ..

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాలకు మంజూరైన కోటి 30 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నా భోజనం పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని ఎస్సీ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో కె.మనో హర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థినీలకు అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అదేవిధంగా విద్యార్థినీలు భోజనాలు చేయడానికి, చదువుకోవ డానికి, నిద్రించడానికి ఒకేహాల్ ఉండటం, ఎగ్జాస్టెడ్ ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయాన్నిపై అధికారు లకు తెలియజేసి ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మెగా పశువైద్య శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని జిల్లెల్ల, మార్చాలా విజయ డైరీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుల బృందంతో పాటు, విజయ డైరీ నిర్వాహకులు వీరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాప మల్లయ్య, చిక్కొండ శ్రీశైలం, చిక్కొండ బీరయ్య, చిక్కొండ సత్తేల్, చిక్కొండ శివ, నాప ఆంజనేయులు, నాప బిక్షపతి, చిక్కొండ సత్తయ్య, వీరెడ్డి అంజిరెడ్డి, వీరెడ్డి రంగారెడ్డి, డొక్కా బాల్‌రాజ్, తాడెం ఆంజనేయులు, పిప్పల్ల రామస్వామీ రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ 'గురుకులం బాట'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న సంఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలో కొల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని బీఆర్ ఎస్‌వీ జిల్లా ఇంచార్జ్ నవీన్ చంద్ర రెడ్డి, జిల్లా నాయకుడు డి.శేఖర్ విమర్శిం చారు. అందుకే గురుకులాల్లో వరుస మరణాలు, ఆహారం కల్తీ అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తుందని తెలిపారు. అదేవిధంగా రేవం త్‌రెడ్డికి ఇంకా కొత్తగా ముఖ్యమంత్రి అయిన మురిపెంపోలేదని, పాలనపై పట్టు కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే నాడు ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. కాస్మొటిక్ సామగ్రి, దుప్పట్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-కోడేరు

పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలను తక్షణమే విడుదల చేయాలని సీటీయూ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ వర్కర్లు ఎంపీడీవో శ్రవణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్లను వెట్టికి పని చేయించుకుంటూ తక్కువ జీతాలు చెల్లిస్తు న్నప్పటికీ ఆ వచ్చే జీతాలు అయినా సక్రమంగా చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి, గ్రామ పంచాయతీ కార్మికులు ఉన్నారు•

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని కావలి నారమ్మ అనే వృద్ధురాలు రాత్రి 10గంటలకు మరణించింది. విషయం తెలుసుకున్న మండల రైతు సమితి మాజీ అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాకలి శీను, షాకుల ప్రశాంత్, సాకలి సాయిబాబు, బొడ్డు అర్జున్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో చదువుకు పెద్దపీట

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

కాంగ్రెస్ ప్రభుత్వంలో చదువులకు, విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలసింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా నియోజక వర్గంలో పాఠశాల అభివృద్ధికి 500కోట్లు మంజూరు చేశారని, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోపార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, పర్వత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య, నారాయణ, రాజశేఖర్, శ్రీనివాస్ యాదవ్, రషీద్, కృష్ణ, రమేష్, ఎర్ర శీను, కృపానందం, భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో..

ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు..!

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం అమలు చేశాం
- నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి..



నవతెలంగాణ-కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుందని, ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి చూపించామని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణ మాఫీ కోసం ప్రభుత్వం రూ.21వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేసినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేసి ఆదుకున్నామని ఆయన వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతినెలా రూ.6వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఏడాదిలో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి వేగవంతమైందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని వివరించారు. ఇటీవల రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా దాదాపు రూ.250 కోట్లు మంజూరు చేయిం చడం జరిగిందని తెలిపారు. శ్రీశైలం హైవే కొట్ర గేటు నుంచి కల్వకుర్తి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి రూ.30కోట్లు మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. కల్వకుర్తి పట్టణంలో దాదాపు రూ.10 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఏడాది పాలనలో అనేక విజయాలు సాధించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా దాదాపు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని చెప్పారు. గతం లో పనిచేసిన కొంతమంది ప్రజా ప్రతినిధుల చేతగానితనం వల్ల నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించి తీరుతామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి ఎంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారన్నారు. ఇటీవల భూత్పూర్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రతి ఏడాది 20వేల కోట్లు ప్రత్యేకంగా జిల్లా కేటాయించి అభివృద్ధి చేస్తానని చెప్పిన మాట ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో జిల్లాలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించబోతుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికే 90శాతానికి పైగా పూర్తి చేయించడం జరిగిందని, మరో 10శాతం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించామని తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కడుపు మంటతో కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని ఆయన గుర్తు చేశారు.

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-తాడూర్

సీపీఐ(ఎం) జిల్లా మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జర్నల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పన కోసం రాబోయే రోజుల్లో నాగర్ కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు ఎదుగుదల కోసం నిర్మాణపరంగా ఎదగటానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. వెనుకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లాలు విడిపోయిన తర్వాత కొత్తగా ఏర్పడిన తాడూరు మండలంలోని యువత ఎదుగుదల కోసం అనేక రకాల సదుపాయాలు, అవకాశాలు ఉన్న వాటిని వినియోగించుకోవడంలో పాలకులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న, మండల కమిటీ సభ్యులు ముచ్చంతల ఆంజనేయులు, శ్యామ్ సుందర్, ఎన్ని పోతుల కాశన్న, బాలరాజు, బంగారయ్య, రాములు, చిన్న మన్యం, శేఖర్ పాల్గొన్నారు.



తాడూరులో..

కోడేరు : ఈనెల 14, 15 తేదీల్లో జరగబోయే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి.రవి, బిచ్చన్న, వెంకటయ్య పర్వతాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్యం ఉన్న ప్రతి వ్యక్తికి సహాయాన్ని అందిద్దాం

- జి.సబిత సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అంగవైకల్యం ఉన్న ప్రతి వ్యక్తికి సహాయాన్ని అందిద్దామని జి.సబితా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్‌కర్నూల్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి నాగర్‌కర్నూల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని భవిత వినీల విద్యా వనరుల కేంద్రం నాగర్‌కర్నూల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఫిజీషియన్ డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో 50 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.మధుసూదన్ రావు, శ్యాం ప్రసాద్ రావు, డీబీ.రామచందర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, జీహెచ్ఎం లత, డిస్టిక్ట్ రిసోర్స్ పర్సన్ వెంకటయ్య, ప్రకాష్, కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.





వెల్దండ : వికలాంగులు అని అధైర్య పడకుండా మానసిక ధృఢత్వంతో ఉండాలని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోనీ విద్యాధికారి కార్యాలయంలో దివ్యాంగుల విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మండల బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వెల్దండ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్, పెద్దాపూర్ రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.



తెలకపల్లి : దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ జాకీర్ హలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవిత విలీన విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని వారు ప్రారంభించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత, స్పెషల్ ఎడ్యుకేట్ టీచర్స్ శేఖర్, మల్లేష్, అనూష, ఐఈఆర్పీలు బాల్ నరసింహ, వెంకటేష్, కాశీనాథ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకాంతచారి 15వ వర్ధంతి

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి ప్రాణ త్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా వెల్దండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని కొనియాడారు. అలాంటి త్యాగమూర్తికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, మండల నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, ఆర్కే గౌడ్, హనుమంతు, గంగాధర్, నారాయణ, శేఖరు, రవి, సైదులు పాల్గొన్నారు.



కోడేరు : శ్రీకాంత్ ఆచారి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమయ్య, మిద్దె రామకృష్ణ, పోడేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, బాలరాజు యాదవ్, లిటిల్ సోల్జర్స్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం విశ్వబ్రాహ్మణుల సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహ, మాజీ సర్పంచ్ వి.సత్యం, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ పెబ్బేటి ఎల్లయ్య, శంకర్ సాగర్, సురేందర్ రెడ్డి, ముచ్చబోతు శంకర్, ఇమాన్ గౌడ్, నరేంద్ర చారి, బోయ సాయిలు, అజయ్ కుమార్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు మహేష్ ఆచారి, ఫిరంగి బ్రహ్మచారి, కరుణాకరాచారి, శరత్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకు మరో 6 నూతన 108 అంబులెన్స్‌లు

- అత్యవసర సమయంలో వేగంగా 108 సేవలు

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాల పరిధిలో 464 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు ప్రస్తుతం 12 నార్మల్ 108 అంబులెన్స్‌లు, అప్పుడే పుట్టిన చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా మరొకటి నియోనిటల్ అంబులెన్స్ 1 మొత్తం 13 అంబులెన్స్‌ల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయి. కొన్నిచోటలో ప్రమాదాలు జరుగుతున్న సమయంలో అంబులెన్స్‌లు సరిపోను లేకపోవడం వల్ల ఆలస్యంగా సంఘటన స్థలానికి అంబులెన్సులు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఒకేసారి రెండు, మూడు చోట్ల ప్రమాదాలు జరిగినప్పుడు సేవలు అందించడంలో కొంత సమయం పట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా నూతన అంబులెన్స్‌లను ప్రారంభించింది. నాగర్‌కర్నూల్ జిల్లాకు నూతనంగా 6 అంబులెన్స్‌లు కేటాయించారు. దీంతో జిల్లాలో మారుమూల పల్లెలలో ఎక్కడ అపాయం జరిగిన వెంటనే వేగంగా 108 సేవలు అందనున్నారు.



జిల్లాకు నూతనంగా 6 అంబులెన్సులు కేటాయించారు..

అత్యవసర సమయంలో రోగులను ప్రమాద బాధితులను వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులకు తరలించేందుకు ప్రభుత్వం నూతన అంబులెన్స్‌లను ప్రారంభించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు 6 నూతన 108 అంబులెన్స్‌లను కేటాయించారు. అంబులెన్స్ సేవలు వేగంగా అందించడానికి కృషి చేస్తున్నాం. ఏఏ మండలాలకు కేటాయించాలనేది అధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.

\- శ్రీనివాసులు, 108 మేనేజర్, నాగర్‌కర్నూల్ జిల్లా.



సర్వేలు చేసిన డబ్బులు చెల్లించాకే.. కొత్త సర్వేలు చేపట్టాలి

- మండల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ప్రభావతి

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రతినిత్యం వెట్టిచాకిరి చేస్తున్న ఆశా కార్యకర్తలకు గతంలో చేసిన లెప్రసీ, పల్స్ పోలియో సర్వే డబ్బులను తక్షణమే చెల్లించాలని సీఐటీ యూ, మండల ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వైద్యాధికారులకు ఇదివరకు చేసిన సర్వేల డబ్బులు ఆశా కార్యకర్తలకు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేపట్టాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 2 నుంచి లెప్రసి సర్వే చేపట్టాలని జిల్లా అధికారులు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్‌లు కూడా ప్రారంభించారని, వెంటనే ఇట్టి ఆదేశాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తలకు పెండింగ్ సర్వే డబ్బులు మొత్తం విడుదల చేయాలని.. సర్వే డబ్బులు విడుదల చేసిన తర్వాతనే కొత్త సర్వేలు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నర్మద, నిర్మల భాయ్, భాగ్య, రాణి, అమూల్య, జంగమ్మ, పుష్ప, పద్మ, సరిత, వెంకటమ్మ, సరస్వతి, చంద్రకళ ఉన్నారు.

చేతి పంపుకు మరమ్మత్తులు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



పట్టణంలోని 12వ వార్డు ప్రజలకు నిత్యం నీటి సౌకర్యంగా ఉండే చేతిపంపును ఎవరు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ఈ చేతి పంపు మరమ్మత్తుల విషయం గురించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు గుండ్రాతి కిరణ్‌తేజ గౌడ్‌కి వార్డు ప్రజలు తెలిపారు. తక్షణమే స్పందించిన ఆయన మంగళవారం మున్సిపల్ అధికారులకు, కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి చేతిపంపు సమస్యను పరిష్కరించారు. అందుకు ఆయనకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో లక్ష్మీనారాయణ గౌడ్, సిద్ధి రాజు, లక్ష్మణ్, నరసింహ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | డిసెంబర్ 04, 2024 | www.navatelangana.com

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో స్పెషల్ పార్టీ పోలీసులు కీలకపాత్ర పోషిస్తారని, జిల్లా పోలీసులకు వెన్నెముకగా ఉంటూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ పార్టీ పోలీసులు అత్యవసర సమయంలో 24 లి 7 జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ ఉద్యో గం ఎంతో బాధ్యతాయుత మైనదని, మారుతున్న పరిస్థితుల క్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు విధుల్లో కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ సమయంలో అల్లర్లు జరిగినప్పుడు, ధర్నాలు, రాస్తారోకోల సమయంలో సమన్వయంతో ఉండాలని, పై అధికారుల సూచనల మే రకు.. నడుచుకోవాలని సూచించారు. విచక్షణ కోల్పోకుండా ప్రజల హక్కులను కాపాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని గుర్తించుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠ , ప్రజలకు పోలీసుల పట్ల ఉన్న గౌరవం దిగజారకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బంది పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ లు శివశంకర్, రాములు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో..
మర్యాదగా మాట్లాడాలి : సీఐ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట సర్కిల్ ఆఫీస్ పరిధిలో 13 మంది కానిస్టేబుళ్లను నారాయణపేటకు 5,రూరల్ పోలీస్ స్టేషన్‌కు 4, దామరగిద్దకు 4 పంపించారు. వారితో మంగళవారం సీఐ శివశంకర్ మాట్లాడుతూ విధి నిర్వ హణలో అప్ర మత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరుగుతుందని భరోసా, భద్రత కల్పించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులు నిర్వర్తించాలని, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, కోర్టు డ్యూటీ, సమన్స్, మెడి కల్, బ్లూ కోట్స్, పెట్రో కార్, రిసెప్షన్, బీట్స్, బందో బస్తూ, పిటిషన్ ఎంక్వయిరీ తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ రాముడు, ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

వ్యాక్సిన్ వేయడంలో వెనుకబాటు..?

- గొర్రెల పెంపకదారులు , ప్రజలు



నవ తెలంగాణ - ఊట్కూర్

గొర్రెలకు పురుగు రోగం నివారణ కోసం వ్యాక్సిన్ ఊట్కూర్ పశువుల ఆసుపత్రిలో గత వారం క్రితం వచ్చాయి కానీ గొర్రెల కాపరిదారులకు అందు బాటులో ఉండి గొర్రెలను వ్యాక్సిన్ వేయటంలో వెనుక పడిపో యారని వ్యాక్సి న్ ఉన్నట్లు కూడా సమాచారం ఇవ్వటం లేదని గొర్రెల పెంపకందారులు మండల ప్రజలు వాపోతున్నారు. 125 పీపీఆర్ వ్యాక్సిన్ అందు బాటులో ఉన్నా యని ఊట్కూర్ పశు వైద్యశాఖ సిబ్బంది పేర్కొం టు న్నారు. వ్యాక్సిన్ వచ్చి వారం రోజులవుతున్న గ్రామీణ ప్రాంతాల్లో ఎందుకు గొర్రెలకు వ్యాక్సిన్ వేయ లేదని ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది. మరో పక్క పశువుల ఆస్పత్రి సిబ్బంది గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి పశువుల లెక్కింపులు చేసే కార్యక్రమం కొనసా గుతున్నట్లు సమాచారం. మంగళవారం మండలంలోని ఓబులాపూర్ గ్రామ రోడ్డుకు గొర్రెలను వ్యాక్సిన్ వేయడం కోసం పశు శాఖ సిబ్బంది వెళ్లారని సమా చారం. పశువుల ఆస్పత్రిలో డాక్టర్స్ ఎవరున్నారో తెలియని పరిస్థితి నెలకొ న్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల ఆసుపత్రికి నూతన డాక్టర్ వచ్చారని సోమవారం డాక్టర్ చార్జ్ తీసుకున్నారని సిబ్బంది పేర్కొన్నారు.

టూపుల కొరత..

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని శివాజీ నగర్ కు చెందిన చిన్నప్ప (మామ)కు చెందిన ఆవుకు పాలు సరిగ్గా రాక రావడంలో ఇబ్బందికరంగా మారడంతో వాటికోసం చికిత్స నిమిత్తం ఊట్కూర్ పశువుల ఆసుపత్రికి తీసుకుని రాగా వాటికి సంబంధించిన టుపు లేకపోవటంతో ఇబ్బందికరంగా మారిన పరిస్థితి ఏర్పడిందని వాపాయారు. పశువుల ఆస్పత్రి సిబ్బంది మాట్లాడుతూ ఆవుకు టుపు వేసి చికిత్స చేయటం జరిగిందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో..
జీ.పీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి : టీయూసీఐ




నవతెలంగాణ - నారాయణపేట

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని టీయూసీఐ నాయకులు డిమాండ్ చేశారు. నారాయణపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఎదురింటి నర్సింలు అధ్యక్షా వహించారు. వక్తలుగా టీయూసీఐ జిల్లా కార్యదర్శి బీ.నర్సిములు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట నియో జకవర్గ పరిధిలో లో గ్రామ పంచాయతీలలో దాదాపు 300 మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు కావడం లేదని అన్నారు. పీఆర్సీ నివేదిక ప్రకా రం.. బేసిక్ వేతనం రూ.19 వేలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం.. స్వీపర్లకు రూ.15,600లు, మిగతా సిబ్బందికి రూ.19,500 లు చెల్లించాలన్నారు. ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నిటిని యథావిధిగా కొనసాగిం చాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమిం చాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఇన్సూ రెన్స్ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ గా రూ.5 లక్షలు చెల్లించాలని తదితర సమస్యలను వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎ.నర సింహ, కోయిల కొండ మం డల అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీను నాయక్, వెంకట య్య, చెన్నయ్య, నారాయ ణపేట మండల అధ్యక్షులు రాజు, ఓడెప్ప, రామచ ందర్, దామరగిద్ద మండల అధ్యక్ష ,కార్యదర్శులు హనుమంతు, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి

- జిల్లాన్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి గంటాకవితా దేవి



జోగులాంబ గద్వాల :

బాల కార్మికులను అరికట్టి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ, బాల కార్మికులను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఇటీవల ఓ అనాథ బాలికను గుర్తించడం జరిగిందని తెలిపారు. బాలిక భయంకరమైన, దయనీయా పరిస్థితిలో శ్రమ చేస్తూ జీవనం కొనసాగించిందని తెలిపారు. ఈ బాలికను ఒక ప్రైవేట్ పనివారి దగ్గర గుర్తించిన తరువాత, వెంటనే చర్యలు తీసుకొని, ఆమెను డెఫె అండ్ డమ్ హాస్టల్‌లో చేర్పించి ఆమెకు "ఖ్యాతి" అనే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహంలో చేర్పించి 15 రోజుల పాటు అక్కడ ఆమెను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం వల్ల ప్రస్తుతం ఆమె మాట్లాడటం, చదవటం మొదలు పెట్టిందని తెలిపారు. మీ ప్రాంతంలో ఇలాంటి బాలికలు ఉంటే,వారిని గుర్తించి మానవత దృక్పథంతో వారికి సహాయం అందించాలని సూచించారు. ఈ తరహా పిల్లలకు అవసరమైన సహాయం చేయడం ద్వారా, మనం వారి జీవితాన్ని మెరుగు పరిచిన వాళ్ళము అవతారన్నారు. ఇలాంటి పిల్లలు మీ పరిసరాల్లో కనిపిస్తే, వెంటనే మాకు సమాచారం అందించినట్లయితే మనం కలసి వారికి సహాయం చేయగలిగితే, ఇది సమాజానికి గొప్ప సేవ అవుతుందన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ - నారాయణపేట

ఈ నెల 14 న శనివారం జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అన్నీ రకాల కేసులు, పోలీస్ అధికారులకు 6500 ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 నుంచి 100 శాతం వరకు రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజీ మార్గం ద్వారా త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం పొందాలని కక్షిదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ లింగయ్య మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 శాతం వరకు రాజి మార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వింధ్య నాయక్, ఉమర్, ఫర్హీన్ బేగం, జకీయ సుల్తాన, డిఎస్పి ఎన్.లింగయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే.లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఆకుల బాలప్ప, సురేష్ కుమార్, మెనూ శ్రీ మరియు ఆర్డీవో రాంచందర్, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించడం హర్షణీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి





నవ తెలంగాణ - ఊట్కూర్

వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించటం హర్షణీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామరెడ్డి అన్నారు . మండలంలోని బిజ్వార్ గ్రామం నుంచి ఇటీవల నూతనంగా ఉపాధ్యాయులుగా శ్వేత, నర్మద, అనిత, శివరాజ్ గౌడ్ మిషన్ భగీరథ ఏఈగా అరవింద్ ఉద్యోగాలు సాధించడం పట్ల వారికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి , శివప్ప గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పోటీ ప్రపంచంలో బిజ్వార్ యువత వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించడం హర్షణీయమని, వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాల యువత వివిధ ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఉద్యోగాలు సాధించిన వారు కూడా నియమ, నిబద్దలతో తమ వృత్తికి న్యాయం చేస్తూ అందరి మన్ననలు పొంది తల్లిదండ్రులు, గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎంపికైన ఉద్యోగార్థులు మాట్లాడుతూప్రతి ఒక్క రూ లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళిక బద్ధంగా, ఏకా గ్రతతో చదువుతూ ముందుకు వెళ్లా లని, అప్పుడే విజయం దానంతట అదేవరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మం డల నాయకులు శివప్ప గౌడ్. ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు కిషోర్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యా యులు చంద్ర శేఖర్, సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకులు ఆంజనేయులుగౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు అంజ య్య, బీజేపీ నాయకులు రాజప్ప, అశోక్, నర్సింహారెడ్డిలతో పాటు పెద్దలు హన్మి రెడ్డి, గోవింద రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నడిపన్న, వెంకటేష్ , ఉపాధ్యాయుల బృందం గోపాల్, సరిత, గజలప్ప, భాస్కర్, మహేష్, హర్షద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించిన మక్తల్ ఎమ్మెల్యే





నవ తెలంగాణ - నారాయణపేట/ క్రిష్ణా

నారాయణపేట జిల్లా రోడ్డు, రవాణా శాఖ కార్యాలయానికి మంగళవారం మక్తల్ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి సందర్శించారు. నూతన వాహనానికి ఆర్టీవో అధికారిని మేఘ గాంధీ ఆధ్వర్యంలో అధికారులతో రిజిస్ట్రేషన్ చేయించారు. వాహనానికి అధికారులు టీజీ 38 6669 నెంబర్‌ను కేటాయించారు. అనంతరం జిల్లా ఆర్టీవో అధికారితో రోజుకు ఎన్ని వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి, కార్యాలయంలో నెలకొన్న ఇబ్బందులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆర్టీవో కార్యాలయానికి వాహనాల రిజిస్ట్రేషన్ నమోదు కోసం వివిధ మండలాల నుంచి వచ్చే వాహనాలకు రాకపోకలకు రోడ్డు గుంతలు పడి ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డుకు మట్టి వేయించి మరమ్మతులు చేయించాలని ఆర్టీవోను ఎమ్మెల్యే ఆదేశించారు. వాహన వినియోగదారులకు ఈ ఆర్టీవో కార్యాలయం అణువుగా లేదని, అందరికీ అందు బాటులో ఉండే విధంగా కార్యాలయంను ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కార్యాల యానికి వచ్చిన వాహన వినియోగదారులను ఎమ్మెల్యే ఆప్యాయంగాపలకరించారు. పలువురు వాహన వినియోగదారులు ఎమ్మెల్యేతో సెల్ఫీ దిగారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

ఎమ్మెల్యేగా గెలుపొంది ఏడాది పరిపాలన పూర్తి చేసుకున్న మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిని మంగళవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఎండీ. సలీం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి సైతం పట్టణ అధ్యక్షుడు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలు నిత్యం ప్రజలతో మమేకమై నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని, ప్రజా ప్రతినిధులుగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం క్రిష్ణా మండలంలోని తంగడిగి నూతన గ్రామ పంచాయితీ భవనం , కృష్ణ కేంద్రంలోని అంగన్వాడీ భవనానికి భూమిపూజ నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో తంగడిగి గ్రామ నూతన పంచాయితీ భవనాన్ని, కృష్ణ మండల కేంద్రంలో రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి గ్రామాలలో సుపరిపాలన అందిస్తుందన్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం రూ.324 కోట్ల రైతుల రుణమాఫీ చేశామని, ప్రతి పేదకుటుంబలకు రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్, 200 ఉచిత కరెంటు, మహిళలకు బస్సు సౌకర్యం బోనసుతో కూడిన వరి కొనుగోలు చేస్తుందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రజా పాలనలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, గ్రామాలకు కావాల్సిన సౌకర్యాల అందించి అభివృద్ధి దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ, పల్లె సురేష్, తంగిడి నాగరాజ్, లక్ష్మీనారాయణ గౌడ, విజయ గౌడ, నాగప్ప, చెట్టే ఆనంద్, కృష్ణమూర్తి, నారాయణ, తమ్మప్ప, హనుమంతరాయ, విజయప్ప గౌడ, శంకర్ గౌడ, నాగేంద్ర, సంతోష్ గౌడ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు





నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరి ఏడాది కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని నారాయణపేట మున్సిపాలిటీ కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికా రులు, ఉద్యోగులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు 2కె రన్ తో పాటు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో మంగళవారం 2కె రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, కమిషనర్ సునీత జెండా ఊపీ ప్రారం భించారు. అనంతరం చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పట్టణ ప్రధాన రహదారి గుండా సత్యనారాయణ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని క్రీడామైదానం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల హాజరయ్యారు. అనంతరం మున్సిపాలిటీకి నూతనంగా కొనుగోలు చేసిన ప్రోక్లెయిన్ (జేసిబి)కి ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మక్తల్ పట్టణానికి చెందిన మహిళా సంఘాలకు రూ.3.83 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కును ఎమ్మెల్యే, ట్రైనీ కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్ , షంషుద్దీన్ , మాజీ సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రహీమ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం



నవ తెలంగాణ - ధన్వాడ

అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గాయత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధులగుండా ర్యాలీ నిర్వ హిం చారు. దివ్యాంగులకు విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీఎస్ సంత బజార్ ధన్వాడ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఎంపీయూపీఎస్ సంత బజార్ ప్రధానోపాధ్యాయులు ధన్వాడ శ్రీనివాస్‌సాగర్, మందీపల్లి తండా ప్రధానో పాధ్యాయులు శృతి, స్పెషల్ ఎడుకేటర్ రాకేశ్ కుమార్, శ్యాం ప్రసాద్, ఐఇ ఆర్‌పీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాఘవేందర్ నాయుడు, సీఆర్పీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధి కుక్కల వీరంగం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలో విధి కుక్కల వీరంగం రోజురోజుకు ఎక్కువైపోతుందని ప్రజలు , పశువుల పెంపకదారులు పేర్కొంటున్నారు. పశువుల దూడలకు బయటకు విడిస్తే చాలు ఎప్పుడు కుక్కలు కాటు వేస్తాయాన్ని భయాందోళనకు గురయ్యే పరిస్థితి దాదాపు గత ఐదారు రోజుల నుంచి నెలకొన్నదని వాపో తున్నారు. మండలకేంద్రానికి చెందిన చిన్నప్ప (చిన్ను) గేదె దూడా కు గత నెల 23 తేదీ రాత్రి వీధి కుక్కలు కాటేసేయని ఈ నెల 2వ తేదీ రాత్రి ఎద్దు దూడకు వీధి కుక్కలు కాటేశాయని తెలిపారు. కుక్క కాటుతో మంగళవారం గేదె చనిపో యిందని పేర్కొన్నారు. చాకలి కనకప్ప చెందిన లేగ దూడకు ఈ నెల 2న వీధి కుక్కలు కాటు వేశాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కలను గ్రామం నుంచి తరిమేసే విధంగా



చూడాలని ప్రజలు, పశువుల పెంపకం దారులు కోరుతున్నారు. దూడలకు కుక్కలు కాటేసిన విషయం తమ దృష్టికి రాలేదని ఊట్కూ ర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు.

మాలల ఆత్మగౌరవమే సింహగర్జన

క్రిష్ణా : మాలల ఆత్మగౌరవమే హైదారాబాద్‌లో మాలల సింహగర్జన అని మాల మహానాడు మండల అధ్యక్షులు మహాదేవ్ అన్నారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు ప్రత్యేక వాహనంలో బయ లుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో రెండో స్థానంలో ఉన్న మాలలు తమ సత్తా చూపిస్తామని, రాష్ట్రంలో పెరి గిన ఎస్సీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ పెంచాలని ఎస్సీలకు కావాల్సింది వర్గీకరణ కాదని, 20 శాతం రిజర్వేషన్ అవసరం ఉందని అన్నారు. మాలల సింహగర్జన సభను విజయవంతం చేస్తామన్నారు. ఈ సంద ర్భం గా మండలంలోని హిందూపూర్, చేగుంట ముడు మల్, అయినా పూర్, ఆలపల్లి,తంగడిగి, వివి ధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనంలో హైదా రాబాద్ కు బయలుదేరారు.



కార్యక్రమంలో మల్లి కార్జు న్, సుభాష్, వెంకటేష్, శ్రీనివాస్, కృష్ణ, అనిల్ కుమార్,బాలు, మహాదేవ్, మారుతి, సురేష్ పాల్గొన్నారు.

అదనపు ఎస్పీని అభినందించిన డీజీపీ



నవతెలంగాణ - నారాయణపేట

కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించిన టెన్నిస్ క్రీడా పోటీలలో ప్రథమ బహుమతి అందుకున్న ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డిని పేట అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్‌లను మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాల యంలో ల్హైదరాబాద్లో డిజిపి జితేందర్ తన కార్యాలయంలో అభినందించారు. ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ పోటీల్లో విజయం సాధించారు. తెలంగాణ పోలీసులకు గర్వ కారణమని తెలిపారు. మునుముందు ప్రతిభ చూపి మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

- మండల వ్యవసాయాధికారి మిథున్ చక్రవర్తి



వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందు ల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తారని మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి సూచించారు. మంగళవారం నవ తెలంగాణ ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలువ విషయాలను వెల్లడించారు.

నవ తెలంగాణ : రబీలో ఎలాంటి పంటలు వేసుకోవాలి..?

వ్యవసాయాధికారి : వరి ,కంది, వేరుశనగ, పంటలను సాగు చేసుకోవాలి. మండలంలో ఎక్కువగా వరి ఇరవై రెండు వేల ఎకరాలు, వేరుసెనగ ఏడు నుంచి ఎనిమిది వందల ఎకరాలు, కంది మూడు వందల ఎకరాల్లో సాగైంది.

నవ తెలంగాణ : ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయా.. సబ్సిడీ ఉందా రైతులకు..?

వ్యవసాయాధికారి : ప్రస్తుతం ఎలాంటి సబ్సిడీలు లేవు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సోసిటీలు, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్‌లలో అందుబాటులలో ఉన్నాయి.

నవ తెలంగాణ : ఇప్పటివరకు ఎంతమందికి రుణమాఫీ అయింది..?

వ్యవసాయాధికారి : ఇప్పటివరకు మండలంలో 6,988మందికి రుణమాఫీ అయ్యింది.

నవ తెలంగాణ : 2 లక్షలపై రుణం ఉన్న రైతులకు మాఫీ అయ్యిందా..?

వ్యవసాయాధికారి : రెండు లక్షల పై రుణం ఉన్న వారికీ త్వరలో రుణమాఫీ జరుగుతుంది.

నవ తెలంగాణ : మండలంలో ఎంతమంది వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు..?

వ్యవసాయాధికారి : మొత్తం ఆరు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు. ఇంకా మూడు ఖాళీలు ఉన్నాయి.

నవ తెలంగాణ : మీరు రైతులకు ఇచ్చే ప్రత్యేకమైన సలహాలు ఏమీ..?

వ్యవసాయాధికారి : యాసంగి లో చలి ప్రభావం నుంచి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి..కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై...

సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలి . రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి . చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలి.

మీడియాపై దురుసుగా మాట్లాడితే ఊరుకోం

- దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

ఏ కుల సంఘాలైనా మీడియాపై దురుసుగా మాట్లాడితే సహించేది లేదని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. మీడి యాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంగళవారం పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన మీటింగ్‌లో మాలల మీటింగ్ కు రాకపోతే మీడియాను తాటతీస్తాం అని పించడం హేయమైన చర్య అని ఆరోపించారు. మీటింగ్‌కు రాని పేపర్ అండ్ మీడియాను తాటతీస్తాం అంటూ మీడియాను కించపరిచే విధంగా మాలల సభలోమాట్లాడిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో వివిధ పత్రికలు, చాన్నళ్ళలో పనిచేస్తున్న విలేకరులు ఏక తాటి పైకి వచ్చి ఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా మీడియా కలంతోనే బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా పట్ల కించ పరచిన వారిపై తగుచర్యలు తీసుకోవాలన్నారు. మీడియాకు క్షమాపణలు చెప్పాలని అన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాల నందు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సంద ర్భంగా ఘన నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అలనాటి తెలంగాణ ఉద్యమ విధానం, తెలంగాణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను గుర్తుంచుకొని మనం మన జీవితంలో మంచి మార్గంలో వెళ్లాలని తెలిపారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతాచారి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా.గోపినాథ్, గణేష్, డా. రవి శేరిన్, మహ మ్మద్ రఫీ, నవీన్ గౌడ్, రంగారెడ్డి, నరేష్ రెడ్డి, వేణుగోపాల్ , విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల 2కే రన్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ ఎక్స్ రోడ్ నుంచి 2 కే రన్ నిర్వహించారు. 2కే రన్‌ను కలెక్టర్ బీ ఎం. సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన విజయోసాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందు లో భాగంగా అర్బన్-డే ను పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ అవ కాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అహార భత్యం (డైట్ చార్జీలు) పెంచినట్లు తెలిపారు. పాఠశాలలు,వసతి గృహాలలో ఇకముందు నాణ్యమైన సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పారిశుధ్య కార్మికులకు, మెప్మా, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఈ.డీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, డీ.వై.ఎస్.ఓ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

నవతెలంగాణ - మల్దకల్



తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలం గాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయో త్సవాలపై ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ బీ. ఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో మల్దకల్ తహసీల్దార్ ఎండీ జుబేర్ మోహిన్ ఉద్దీన్ డిప్యూటీ తహసీల్దార్ ఝన్సీ రాణి, ఆర్ఐ నాగిరెడ్డి ఆధ్వర్యం లో మంగళవారం జోగు లాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళా బృందంచే మండలంలోని బిజ్వారం, అమరావాయి, పెద్దపల్లి గ్రామాలలో పర్యటించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలు డిసెంబర్ 7 తేదీ వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, రూ.500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50 000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ , ఆర్ఐ, ప్రజలు, అధికారులు, కళాకారులు భూపతి, రమదేవి , హజ్రత్ , కృష్ణ స్వామి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా ..
మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ - మల్దకల్



అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో మంగళవారం యూ ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహా సభలకు సంబంధించి బ్రోచర్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్‌పల్లి రంగస్వామి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ము కాస్తు ప్రభుత్వ విద్యను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ర్థులకు విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యూఎస్ఎఫ్ఐ అఖిల అఖిల భారత మహా సభలు 2024 డిసెంబర్ 14.15. తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయ వాడ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహాసభలో విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణరూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలను విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, రాము, నరేష్, గోపాల్, విమోచన, మనీషా, స్పందన, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రెండోసారి గెలుపొంది ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కేక్‌కటింగ్ చేసి మిఠాయి తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గద్వాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ప్రజలందరి సేవకులు ఎమ్మెల్యే గెలుపొంది నేటికీ మొదటి వార్షికోత్సవం పూర్తి కావడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జీ. వేణుగోపాల, వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో గురుదేవ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - అలంపూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవం బర్ 20వ తేదీన నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో అలంపూర్ పట్టణ ంలోని గురుదేవ్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనపరిచి ద్వితీయ స్థానంలో నిలిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య, కరస్పా ండెంట్ కె. నందు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8వ తరగతి విద్యార్థినీ మౌనిక, 9వ తరగతి విద్యార్థిని యాసీన్ రెహమాన్, 10వ తరగతి విద్యార్థిని షణ్ముఖ, టాలెంట్ టెస్ట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థా యి లో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చడం పట్ల విద్యార్థులను అభినందించారు.పోటీ పరీక్షలను వినియో గించుకోని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యల తీష్ట

- గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జీ కురువపల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలు తీష్టవేశాయని గురుకుల బాట జిల్లా ఇన్చార్జి కురువపల్లయ్య అన్నారు. మంగళవారం ఐజ మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలను పరిశీలించారు ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. విద్యార్థుల పైన నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్. తక్షణమే వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు బూట్లు, చలి కోట్లు, స్పోర్ట్స్ డ్రెస్, బ్యాగ్స్ ఇవ్వలేదని.వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉందని. ఫ్యాన్లు తిరగడం లేదని, డోర్స్ కి చిలుకలు లేవు, డోర్లు విరిగిపోయినవి,కిటికీలకు జాలి లేవన్నారు. ఇంత వరకు ప్లేట్స్ గ్లాసులు ఇవ్వలేదన్నారు. చార్జింగ్ బల్బు లేవు. ఆడుకోవడానికి గేమ్ కిట్స్ లేవు ఇన్వెటర్ లేదన్నారు. మొత్తం 29 బాత్రూమ్స్ ఉంటే.. కొన్ని పని చేయక మూత వేయడం జరిగిందని, వాటిలో ట్యాపులు లేకపోవడం వల్ల బకెట్లతో నీళ్ల తీసుకొని పోతున్నారు. లెట్రిన్ కుండీలో పలిగి పోయినా యన్నారు. అత్యంత దయనీయమైన విషయం ఏమిటంటే పిల్లలకి పడుకో వడానికి బెడ్ సీట్ ఇవ్వలేదు. కాళీ ఉత్త మంచాల మీద పడుకుం టున్నారు. బెడ్స్ సీట్స్ లేక కాళీ మంచాలపై విద్యార్థులు పడుకున్నారన్నారు. ఈ కార్యక్ర మం లో నాయకులు రాజు, రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పాలియేటివ్ కేర్ అడ్మిషన్లు పెంచాలి

- డీఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్దప్ప

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



పాలియేటివ్ కేర్ అడ్మిషన్లు పెంచాలని డీఎంహెచ్వో ఎస్ కే సిద్ధప్ప అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్, ఎల్డర్ లీకేర్, మెంటల్ హెల్త్ క్లినిక్, ఎన్సిడి క్లినిక్, సర్వైకల్ స్క్రీనింగ్, సంబంధిత డాక్టర్లు, స్టాఫ్‌కి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు అడ్మిషన్లు ఓపీ సేవలు అన్ని విభాగాలలో అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో ఉన్న క్యాన్సర్ పేషెంట్ల వివరాలు తెలుసుకొని.. అవసరమైన వారికి అడ్మిషన్ చేసుకొని చికిత్స అందించాలని, అదేవిధంగా హోమ్ కేర్‌లో, మీడియం వారికి కూడా ఇంటిదగ్గర హోమ్ కేర్ సిబ్బంది వెళ్లి ట్రీట్మెంట్ ఇవ్వాలని, అవసరమైన వారికి అంబులెన్స్ ద్వారా జిల్లాకు పంపాలని సూచించారు. అబ్నార్మల్స్ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లాకు వచ్చిన టీపీ, షుగర్ వారికి జిల్లాలో ఫాలోఅప్ నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఉంటు oదని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంశీ, ప్రదీప్ కుమార్, డీ పీ సీ. శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడి యంలో మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ వికలాంగుల వయో వృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి కలెక్టర్,ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది విజయానికి ఏమాత్రం అడ్డుకాదని అన్నారు. ఎంతో మంది దివ్యాంగులు ఎన్నో విజయాలు సాధించారని, అలా ంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రిక్రూట్ మెంట్‌కు 2శాతం రిజర్వేషన్, పింఛన్ అందిస్తుం దన్నారు.ఈ అవకాశాలను పూర్తిగా స్థాయిలో వినియో గించుకోవాలన్నారు. మండల స్థాయిలో దివ్యాంగుల సంక్షే మానికి సంబంధించిన అవగాహన సదస్సులు నిర్వహి స్తామని పేర్కొన్నారు. 2016 చట్టం, 92 ప్రకారం దివ్యాం గులను కించపర్చినా, అవమానించిన, భయపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం 6 నెలల నుంచి 5 సంవత్సరాల వరకు జైలుశిక్ష లేదా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో సులభంగా ఓటు హక్కు వినియోగించడానికి ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాక దివ్యాంగులు (అంధులు)తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగిం చుకునేలా వారికి ప్రత్యేకంగా 'బ్రెయిన్ లిపి' సౌకర్యం కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఉన్నాయాని, ఎక్కడ ర్యాంపులు లేని పక్షంలో ఆ కార్యాలయాల జాబితా తయారు చేసి, ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పాదాల్లేకుండా ఒక శారీరకంగా అంగవైకల్యమైన వ్యక్తి మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి, అత్యున్నత శిఖరాన్ని చేరుకున్నడనీ ఈ సందర్భంగా వివరించారు. మానసిక బలంతో జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారాలింపిక్స్‌లో భారత్ 29 పతకాలు గెలుచుకుని 18వ స్థానంలో నిలిచిందని అన్నారు. దివ్యాంగులు శారీరక పరిమితులు లేకుండా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మానసిక బలంతో మీరు కూడా జీవితంలో ఉన్నతమైన స్థాయిని చేరుకోవచ్చని అన్నారు. జిల్లాలో పోలీసు శాఖ 365 రోజులు మీకు మద్దతుగా ఉంటుందని, మీ గౌరవాన్ని దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు స్టేషన్లలో మీ సౌకర్యం కోసం అన్ని సౌకర్యాలు, ఏర్పాటు చేస్తామన్నారు. మానసికంగా బలంగా ఉండి, జీవితంలో విజయాన్ని సాధించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో చెస్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందిన వీరేష్, అర్చన, మాధవ్‌కు అలాగే జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో గెలిచిన 26 మంది దివ్యాంగులకు ప్రైజ్, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఉపాధి హామీ దివ్యాంగ కూలీలకు ప్రశంసా పత్రా లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సిం గ రావు, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, డీ.డబ్ల్యూ. ఓ సుధారాణి, డీసీపీఓ నరసింహ, దివ్యాంగుల అసోసియేషన్‌ప్రెసిడెంట్ చంటిబాబు,సీ.డీ.పీ.ఓ లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులు సరఫరా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులు సరఫరా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై రోగులు , స్థానిక ప్రజలు, వైద్య సిబ్బందితో మాట్లాడి సర్వే చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుప త్రులపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కొత్తపల్లి పల్లె దవాఖానాలో ఫ్యాంటాఫ్ సిరప్ గ్యాస్ వంటి 20 రకాల మందులు కొరతగా ఉన్నాయన్నారు. డైక్లో పారాసెట్మాల్ ఒక్కటీ కూడా లేవన్నారు ప్రస్తుత ఆసుపత్రి అద్దె భవనంలో అది కూడా ఒక గదిలో మాత్రమే ఉందని, నూతన బిల్డిం గ్ ఇంకా నిర్మాణ ంలో ఉందని, కేవలం ముగ్గురు సిబ్బందితో ఆసు పత్రిని నడిపిస్తున్నారని అన్నారు. ఫార్మసిస్టు లేరని ఎలాంటి రక్త పరీక్షలు చేయడం లేదన్నారు. రామ్ నగర్‌లో బస్తీ దవఖానకు సొంత భవనం ఉండగా అందులోనే అర్బన్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఆసుపత్రికి 60 రకాల మందులు అవసరం ఉండగా కేవలం 15 నుంచి 20 రకాల మందులు మాత్రమే సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దగ్గు, గొంతు నొప్పి , దగ్గు మందులు అసలు రావడం లేదన్నారు. ఫార్మసిస్టు ల్యాబ్ టెక్నీషియన్ లేరని, రాత్రి వేళల్లో ఆసుపత్రిలోకి అసాంఘిక శక్తులు ప్రవేశించి మద్యం సీసాలు విసిరి ఆసుపత్రిలోని డోర్ల అద్దాలు ల్యాబ్‌లో అద్దాలు పగలగొట్టారని అన్నారు. ఆసుపత్రి బయట ప్రతి నిత్యం మద్యం బాటిళ్లు దర్శనమి స్తున్నా య న్నారు. ఆసుపత్రి బయట మల, మూత్ర విసర్జనలు చేయడంతో అపరిశుభ్రత వాతావరణం పెరిగిందని, దీంతో రోగులు ఎవరూ ఆసుపత్రికి రావడానికి ఆసక్తి చూపించడం లేదని అన్నారు. ఒంటెల పేటలో ఉన్న అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అద్దె భవనంలో కొనసా గుతున్నదని, ఈ ఆసుపత్రికి 50 రకాల మందులు అవసరం ఉంటే కేవలం 20 రకాల మందులు మాత్ర మే సరఫరా చేస్తున్నారని వాపో యారు. ప్రస్తుత భవనం కూడా పూర్తిగా శిథిలా వస్థకు చేరిందని, భవనం పెచ్చులు ఊడి రోగుల మీద పడుతు న్నాయని అన్నారు. వర్షం వస్తే రోడ్డు పైన నీరు ఆసుపత్రిలోకి వస్తున్నాయని అన్నారు. శెట్టి ఆత్మూర్ లోని ఆసుపత్రికి తాము పరిశీలనకు వెళ్లిన సందర్భంగా తాళాలతో దర్శనమిచ్చినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రులలో రోగుల, రోగాల సంఖ్యకు అనుగుణంగా మందులు సరఫరా చేయక పోవడంతో స్థానిక ప్రజలు వైద్య సిబ్బందితో నిరంతరం ఘర్షణ వాతావరణం నెలకొం టుందన్నారు. అత్యవసరమైనవి ఉండవలసిన మందుల సరఫరా ఆసుపత్రిలో లేకపోవడంతో రక్త పరీక్షలు చేయక పోవడం, కనీసం ఆసుపత్రులకు వచ్చిన రోగులకు నీటి సౌకర్యం కల్పించకపోవడం ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పోయి ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్న పరిస్థితిని తాము గమని స్తున్నామన్నారు. నైట్ వాచ్ మెన్‌లు లేకపోవడంతో ఆసుపత్రులకు భద్రత కరువైందన్నారు.మందుల కొరత ,నీరు , మరుగుదొడ్లు సొంత భవనాలు లేకపో వడం, రోగులసంఖ్యకు కనుగుణంగా సిబ్బంది లేకపోవడం వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నా యని పేర్కొ న్నారు. సర్వేలో వచ్చిన సమస్యలపై ఆం దోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ సర్వేలో బాబన్న, ప్రవీణ్, చంద్రన్న, వెంకటేష్, సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అధికారులకు రక్షణ కరువు

- తహసీల్దార్‌పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగారుస్తున్న అధికారులు
- లగచర్ల ఘటనలో ఒక న్యాయం.. ఇక్కడొక న్యాయమా
- రాజోలి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ - మల్దకల్



తహసీల్దార్ పై దాడికి పాల్పడడంతో పాటు కులం పేరుతో దూషించిన దుండగులను రిమాండ్ చేయాలనీ బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్, ప్రధాన కార్యదర్శి ఆర్. నరేష్ కుమార్ లు డిమాండ్ చేశారు. నిందుతులు సమాజంలో ఉంటే దళిత ప్రభుత్వ అధికారులు, దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ ఝాన్సీ రాణికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటిక్యాల తహసీల్దార్ పై గత ఒకటవ తేదీన మునుగాల గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, ఆయన అనుచరులు తహసీల్దార్ కార్యాలయంలోనే తహసీల్దార్‌ను కులం పేరుతో దుసిస్తూ దాడికి పాల్పడ్డారని అన్నారు. దాడికి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పటికీ రిమాండ్ చేయలేదని అన్నారు. వారంరోజుల క్రితం గద్వాల డీఎస్పీ సైతం విచారణ కూడా చేపట్టారని అన్నారు. దాడి చేసిన వ్యక్తులు సమాజంలో ఉంటే ఇతర ప్రభుత్వ అధికారులపై, దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు చేసే అవకాశం ఉందని అన్నారు. ప్రజాపాలనలో దళితులకు రక్షణ కరువైందని అన్నారు. ఒక వైపు దళితులకు అండగా ఉంటామని చెబుతూనే మరో వైపు దాడులు చేయిస్తుందన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ప్రజలకు సర్వీస్ చేయాలనీ గద్వాల మండల ఆర్ఐను ప్రశ్నించినందుకు.. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేసిన పోలీసు అధికారులు తహసీల్దార్ పై దాడి కేసులో చర్యలు తీసుకోక పోవడం విడ్డురంగా ఉందన్నారు. లగచర్ల ఘటనలో కలెక్టర్ పై దాడి చేశారని ఒక మాజీ ఎమ్మెల్యేతో ఇతరులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన ప్రభుత్వం తహసీల్దార్ పై దాడి కేసులో నిందితులను ఎందుకు రిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. లాగచర్ల ఘటన లాగే తహసీల్దార్ పై దాడి కేసులో నిందితులను రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ఒక జిల్లాకు మేజిస్ట్రేట్ అయితే తహసీల్దార్ ఒక మండలంకు మేజిస్ట్రేట్ అని అన్నారు. కలెక్టర్,తహసీల్దార్‌లలో స్థాయి మాత్రమే తేడా ఉందని.. ఇద్దరు కూడా మేజిస్ట్రేట్ లేనని అన్నారు. మాది ప్రజాపాలన అని మాటిమాటికీ చెబుతున్న ప్రభుత్వం.. ఎస్సీ, ఎస్టీ కేసు నీరుగార్చకుండా తక్షణమే తహసీల్దార్‌పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలనీ అన్నారు. భాధితులను నిందితులుగా.. నిందితులను భాధితులుగా చేయరాదనీ అన్నారు. నిందితులను రిమాండ్ చేయలేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాజు, ఉసురుద్దీన్ తదితరులు ఉన్నారు.

తిమ్మప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ - మల్దకల్



మండల కేంద్రంలోని ఆదిశిల క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆమెకు అర్చకులు స్వాగతం పనికి దేవాల యంలో అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అంద జేసి స్వామి వారి చిత్రపటాన్ని బహు కరించారు. అనంతరం కుంభాభిషేకంలో భాగంగా ప్రతిష్ట హోమాలలో పాల్గొన్నారు. అది శిలాక్షేత్రం మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ఈ నెల 5న జరిగే మహాకుంభాభిషేకం, ధ్వజ స్తంభ, విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా మంగ ళవారం ప్రతిష్ట హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 5న మంత్రాలయం శుబుదేంద్ర తీర్థ స్వామి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. సీతా రామ , లక్ష్మణ ,ఆంజనేయ, భీమా మధ్వా చార్యుల, ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరగనున్నందున విగ్రహాలకు జలాధివాసం పుష్పాదివాసం దాన్యాదివాసం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్య ంలో అర్చకులు, శతాధిక ప్రతిష్ట (1045) రమేషాచారి యాగ్నికంతో రామాచారి, వాసుదేవాచారి, ప్రద్యుమ్న, అజిత్, ప్రదీప్, ప్రసన్న, నరేష్, ప్రాణేష్, రవి ఆధ్వర్యంలో హోమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీశైల ప్రభ కన్నడ ఎడిటర్ బలరామాచారి, హైదరాబాద్ ప్రసన్న చారి ప్రవచనాలు వినిపించారు.కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్రదాస్, పట్వారి అరవిందరావు, బాబు రావు, చంద్రశేఖర రావు, అశోక్, మాజీ ఎంపీపీ తాటికుంట మసూదన్ రెడ్డి, ముకుందరావు పాల్గొన్నారు.

5 నుంచి చేనేత సంబురాలు

- చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా చేనేత , జౌళి శాఖ ఆధర్యంలో ఈనెల 5వ తేదీన గద్వాలలో.. 6న రాజోలిలో నిర్వ హించే సంబురాలలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా చేనేత, జోలి శాఖ సహాయ సంచారకులు గోవిందయ్య మంగళవారం ఒక ప్రక టనలో కోరారు. ఈ నెల 5వ తేదీన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మం ది రంలో ఉదయం 10:00 గంటలకు, 6న రాజోలిలో రైతు వేదికలో నిర్వహి ంచే ప్రజాపాలన కార్యక్రమాలను చేనేత కార్మికులందరూ అధిక సం ఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యక్ర మాలలో కలెక్టర్, శాసన సభ్యులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ , డిగ్రీ విద్యార్థులు చేనేత దుస్తులు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించినున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ షో లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేయడం జరుగుతుందని, 10 మంది సీనియర్ చేనేత కళాకారులకు సన్మానించనున్నట్లు తెలిపారు. చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం కింద చెక్కులు అందించనున్నట్లు పేర్కొ న్నారు. చేనేత వారసత్వ సంపదను కాపాడుకునే విధంగా చేనేత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవ ర్యాలీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణం లోని పాత్త బస్టాండ్ వద్ద మంగళవారం నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి మాట్లాడారు.ప్రపంచ వికలాంగులు దినోత్సవం శుభాకా ంక్షలు అన్నివిధాలుగా వికలాంగులకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, దౌలు, ప్రభా కర్‌గౌడ్, వికలాంగుల సంఘం జిల్లా సంఘం అధ్యక్షులు చంటి పాల్గొన్నారు.

విచారణకు వచ్చిన..
డిపో మేనేజర్‌కు గాయాలు

నవతెలంగాణ - మల్దకల్

విచారణకు వచ్చిన డిపో మేనేజర్‌కు గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని సమీప పెట్రోల్ బంకు వద్ద జరిగిన యాక్సిడెంట్ పై ఎంక్వయిరీ చేయడానికి వచ్చిన డీఎంకు 30 11 2024 రోజు గద్వాల డిపో గద్వాల అయిజ సర్వీస్ బస్ నంబర్ 23తో టూవీలర్ రైడర్ అతివేగంగా వచ్చి బస్సును ఢీకొని జరిగిన ప్రమాదంలో అక్కడికి అక్కడే మృతి చెందగా సీఎం మీటింగ్ డ్యూటీలో ఉన్న గద్వాల డీఎం మురళీకృష్ణ డిసెంబర్ 1న (ఆదివారం) మల్దకల్ ఎస్సైతో కేసు విషయమై డ్రైవర్ పొరపాటు లేదని మాట్లాడి అట్టి విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి ఎస్ఐ కూడా సీఎం బందోబస్తు డ్యూటీలో ఉన్న కారణంగా వారు పోలీస్ స్టేషన్ కు వచ్చిన తదుపరి దాదాపు ఒంటి గంట ప్రాం తంలో ప్రమాదం చోటుచేసుకుంది. స్పాట్ వద్దకు శెట్టి టి ఐ త్రి, కంట్రో లర్‌తో కలిసి వెళ్లి ప్రమాదం జరిగినా స్థలాన్ని రోడ్డు దిగివన ఉండి పరిశీ లిస్తుండగా వెనుక నుంచి వచ్చిన మైనర్ నడుపుతున్న అతివేగమైన టు వీలర్ డీఎంని ఢీ కొట్టింది. దీంతో డీఎం కొద్ది దూరంలో రోడ్డుపై పడడంతో అక్కడున్న మట్టి ఇసుక, రాళ్ల కారణంగా రెండు చేతులు, తలకు అతి బలమైన గాయా లయ్యా యి. రెండు కాళ్లకు రక్త గాయాలు అయి రైట్ లెగ్ ఫ్రాక్చర్ అయ్యింది. 108 లో గద్వాల అనంత హాస్పిటల్ కు షిఫ్ట్ చేసి ఫస్ట్ ఎయిడ్ అనంతరం ప్రస్తుతం తార్నాక ఐసీయూలో డీఎం చికిత్స పొందుతున్నారు . మల్దకల్ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నీటి సరఫరాపై అవగాహన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవంలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో నీటి సరఫరా, తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై నీటి సరఫరా సహాయకులకు, హెల్పర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్ డబ్ల్యు ఎస్ సర్కిల్, ఎస్.ఈ, వెంకటరమణ తెలిపారు. మంగళవారం గద్వాల జిల్లా లోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో దాదాపు 120 మంది హెల్పర్లు, మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో భాగంగా నీటి విశిష్టత వాటి వినియోగం, ఓహెచ్ఎస్ఆర్, చేతి పం పులు, సింగిల్ ఫేస్ మోటార్స్, 3 -ఫేస్ మోటార్స్, ఓపెన్ హోల్ పరిసరాల పరిశుభ్రత, నీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచటం, రోజువారి క్లోరినేషన్, పరీక్షలు నిర్వహించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 5వ తేదీన హ్యాబిటేషన్లు, గ్రామ పంచాయతీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మిషన్ భగీరథ త్రాగునీటిపై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఇంట్రా, గ్రిడ్ లు, డి ఈ ఈ ఇంట్ర గ్రిడ్, ఏ ఐ జి ఇంట్ర గ్రిడ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

అయిజ రూరల్ : అయిజ పట్టణంలోని మార్కెట్ యార్డు రైతు వేదిక దగ్గర సంతోషిమాత మేప్మ ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, అయిజ మున్సిపాలిటీ చైర్మన్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీని వాసుల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. సన్న రకాలకు బోనస్ రూ.500లు ఇస్తున్నట్లు తెలిపారు. వరికి తేమశాతం 17...ఉండి, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320.. సాధారణ రకం వరి ధా న్యానికి రూ.2300ల రైతు గిట్టుబాటు ధర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

బుధవారం | డిసెంబర్ 04, 2024 | www.navatelangana.com

సగర సంఘం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలో సగర సంఘం మండల కమిటీని సమావేశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, మండల కమిటినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కమిటీ అధ్యక్షుడు నీరడి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల గౌరవ అధ్యక్షులుగా నీరడి యాదగిరి, అధ్యక్షుడిగా నీరడి శంకర్ సాగర్, ఉపాధ్యక్షులుగా గుంటి సాయి ప్రకాష్, కొమ్ముల చిత్రనాద్ సాగర్, ప్రధాన కార్యదర్శి మోల్ల యాదగిరి సాగర్, సహాయ కార్యదర్శిగా చెంచటి సత్యనారాయణ, కోశాధికారి సత్యపోలు మోహన్ సాగర్, ప్రధాన కార్యదర్శి గద్దె కురుమయ్య సాగర్, కార్యవర్గ సభ్యులు అతినారపు రేనయ్యా సాగర్, చీర్ల వెంకటేష్ సాగర్, పట్నం బాలస్వామి సాగర్, నీరడి శివశంకర్ సాగర్, పెద్దబుద్ధి సుధాకర్ సాగర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్ముల వెంకటయ్యా, మోల్ల ఓమేష్ గుంటి తిరుపతయ్యా, మోహన్, ఆవుల శ్రీశైలం, చిలుక సాయిబాబు, ఆవుల లక్ష్మయ్యా, గొబ్బూరి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ - క్రిష్ణా

తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన తంగడిగి, కుసుమూర్తి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ప్రజలు మండలంలోని తంగడిగి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రాన్ని అందజేశారు. తంగడిగి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు ఇతరాత్ర కార్యకలాపాలకు విద్యార్థులు పాఠశాలలకు నిత్యం వందలాదిమంది ప్రయా ణం చేస్తుంటారని పేర్కొన్నారు. కరోనాకు ముందు గ్రామానికి నడిపిన బస్సు కరోనా తర్వాత బస్సులను నడపలేదని, ఇంతకు ముందు అధికారులు, నాయకులకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజల సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎల్. దేవేంద్రప్ప, నాగరాజ్, ఆనంద్, గ్రామస్తులు ఉన్నారు.

అంటూరానితనానికి వ్యతిరేకంగా నిరసన

నవతెలంగాణ-తాడూర్

తాడూరు మండలం ఆకు నెల్లికుదురు గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ఆధ్వర్యంలో మంగళవారం అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి కొమ్ము భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నేటికి అంటారనితనం, కుల వివక్షత అమానుషంగా కొనసాగుతున్నాయన్నారు. కానీ ప్రభుత్వం గానీ ప్రభుత్వ యంత్రాంగం గాని పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రతి మంగళవారం మండలంలోని ఏదో ఒక గ్రామంలో అస్పృశ్యత నిర్మూలన కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతినెల చివరి రోజు పోరాకుల దినం నిర్వహించాలి. కానీ కొన్ని మండలాల్లో తూతూ మంత్రంగా జరుగుతున్న ఈ మండలంలో మాత్రం దళితులు అంటే వారి సమస్యలు అంటే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దళితుల ఆత్మగౌరవం అటు రెవెన్యూ ఎటు పోలీస్ యంత్రాంగానికి పట్టడం లేదన్నారు. అలాగే దళితులు తరతరాలుగా కుల పీడనకు, అమాజిక వివక్షేతకు, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు. పాలకులకు దళితుల ఓట్లు కావాలి కానీ వారి సమస్యలు పట్టవన్నారు. ఇప్పటికైనా పోలీస్, రెవెన్యూ సమన్వయంగా తాడూరు మండలంలోని అన్ని గ్రామాలలో దళితవాడలో పర్యటించి లేదా వారితో బస చేసి వారి సమస్యలు తెలుసుకొని వివక్షత నిర్మూలనకు



చర్యలు చేపట్టాలని, తద్వారా దళితులలో మనోధైర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొత్ర బాలు, కొమ్ము రాములు, అధ్యక్షులు ఉషన్న, డప్పు కృష్ణయ్య వెంకటేష్, భగవంతు, నాయకులు పల్లె రాముడు, ఆంజనేయులు, శాంతయ్య లక్ష్మమ్మ, సునీతమ్మ, వీరమ్మ నాగేశ్వరి, శైలజ, నాగమ్మ, నరసింహ ఇతరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడుతాం..

- **ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాసీం**

నవతెలంగాణ-అచ్చంపేట



సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదని అందిత్య వాఖ్యలు చేస్తే తరిమికొడతాం ఖబర్దార్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాసీం మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. 30ఏళ్లుగా అణగారిన వర్గాల తరపున పోరాటం చేస్తున్న ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలలో ఉంటున్న కొంతమంది మాలలు కులాన్ని అడ్డం పెట్టుకొని గల్లీ లీడర్లు చోట మోట పిల్ల బచ్చ గాళ్ళకి మందకృష్ణ మాదిగను విమర్శిస్తే స్థాయి లేదన్నారు. సామజిక న్యాయానికి వ్యతిరేకంగా ఉన్న మనువాదులరా విమర్శలు చేసే ముందు నీ మతి సక్కగా ఉందో లేదో చూసుకొని విమర్శలు చేయాలని సూచించారు. ఒకవేళ మతిస్థిమితం సరిగా లేకుంటే ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రిలో చూపిచుకోవాలాన్నారు. మందకృష్ణ మాదిగ కాలి గోటికి సరిపోవు నువ్వా మా నాయకుడిని విమర్శించేది ముఖ్యంగా స్థానికంగా ఉండే అంబేద్కర్ సంఘం, మాల మహానాడు నాయకులు ఇంకోసారి మంద కృష్ణ పై విమర్శలు చేస్తే తగిన శాస్తీ చేస్తామని హెచ్చరించారు. నిజంగా మీకు మాల కులం మీద ప్రేమ ఉంటే ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ వ్యభిచారిలా పూటకు ఒక పార్టీ మారే వివేక్‌కు గాని గల్లీ చోట మోట నాయకులు మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి అర్హత లేదన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన అలంపూర్ న్యాయవాదులు



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్ శెట్టి అద్వర్యం లో మంగళవారం జిల్లా జడ్జి కుశ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలంపూర్ కోర్టు ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటు చేసుకొనుటకు అనుమతులు ఇప్పించాలని కోరారు. న్యాయవాదులు శ్రీనివాసులు, యాకోబు, నాగయ్య, ఉమాపతి ఉన్నారు.

పశువుల నుంచి సంక్రమించే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

- **ప్రొఫెసర్ వెంకటరమణ**



నవతెలంగాణ - ఊరుకొండ

పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వివిధ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రొఫెసర్ వెంకటరమణ, పశు వైద్యాధికారులు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఊరుకొండ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పశువైద్య విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ఆచార్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత మెగా క్యాంపు నిర్వహించి పలు సేవలు అందించారు. కార్యక్రమంలో పశువైద్య విశ్వ విద్యాలయం సిబ్బంది, మండల పశువైద్య సిబ్బంది, పసి పోషకులు, పాడి రైతులు, గోపాలమిత్రలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టికల్చర్ తోటలను ఫీడీ పరిశీలన

నవతెలంగాణ మల్దకల్



మండలం పెద్దొడ్డి గ్రామంలో ఆర్టికల్చర్ తోట్లను ,పెద్దొడ్డి గ్రామంలో ఆయా రైతుల తోటలను పీడీ నర్సింగరావు పరిశీలించారు. ఇంకా అగ్రికల్చర్ వారిచే అవగాహన కల్పించాలని ఆయన అ న్నారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ అనిల్ కుమార్ ,ఈసీ నాగరాజు ,టిఏ లు అనూష ఇబ్రహీం

రైతులందరికీ రుణ మాఫీ చేయాలి

- **తెలంగాణ రైతు సంఘం**

జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న

నవతెలంగాణ- అలంపూర్



తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ శరతులు లేకుండా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని తెలం గాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన 48 లక్షల మంది రైతాంగానికి ప్రతి కుటుం బానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కేవలం 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది రైతులు రుణమాఫీ కాలేదని అన్నారు. సీఎం రెండు లక్షల పైగా ఉన్న రుణాలను రైతులు తమ ఖాతాలో చెల్లిస్తే ప్రభుత్వం వైపు నుండి 2 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పేరని విమర్శి ంచారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపాలు, గణేష్, ఖాజా హుస్సేన్, మద్దిలేటి, నరహరి ఉన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

మాగనూర్ : ఎన్‌పిఆర్‌డి సంఘం ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు క్రీడల పోటీలు బహుమతులను మాగనూరు మండలం అధ్యక్షులు బాబు అందించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మాగనూరు మండలం నేరేడుగం గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్కూల్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాంత లక్ష్మి ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, సిఆర్‌పి ఎల్లగౌడ్, ఎన్పిఆర్డి సంఘం మండల అధ్యక్షులు పి బాబు కార్యదర్శి రవికుమార్ ,నేరేడుగం గ్రామ అధ్యక్షులు గోపాల్,కార్యదర్శి ఇబ్రహీం కోశాధికారి వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

నిందితుని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- అలంపూర్



నాగమణి పై కుల దురంహకార హత్యకు పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుడిమాండ్ చేశారు. మంగళవారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రతిఘటన పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్నదని అగ్రకుల దురంకారంతో కానిస్టేబుల్ నాగమణినీ తన సోదరుడు పరమేష్ కుల దురంకార హత్యకు పాల్పడ్డాడని, తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10 యాదగిరిగుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నదని ఆగ్రహం తట్టుకోలేక హత్య చేశారని ఆరోపించారు. కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, టౌన్ కార్యదర్శి అయ్యప్ప, రైతు సంఘం నాయకులునరసింహ,ఖలీల్, నరసింహ పాల్గొన్నారు.